# జెండరు భావన - అవగాహన, సహజ వనరుల యాజమాన్యంలో జెండరు స్పృహ

రూపకల్పన: వాసన్

వాసన్

వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టివిటీస్ నెట్‌వర్కు

12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు- 500 017

ఫోన్: 27015 295/27015296

# జెండరు భావన - అవగాహన,
# సహజ వనరుల యాజమాన్యంలో జెండరు స్పృహ

**ఉద్దేశ్యాలు:**

- శిక్షణార్థులకు లింగ విశ్లేషణ పట్ల అవగాహన కలిగించటం
- లింగ వివక్షత అన్నది సమాజం ఏర్పరచింది. దానిని మన కృషితో మార్చగలమన్న భావన కలిగించటం
- సహజ వనరుల యాజమాన్యంలో ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవటం, వివక్షతను తగ్గించటానికి జెండరు వ్యూహాన్ని తయారు చేయటం.

**మొదటిరోజు**

**పరిచయ కార్యక్రమం:**

**పద్ధతి** : ప్రతి సభ్యుడు / సభ్యురాలు వారి ఇంటి పేరుతో పాటు వారి పేరు చెప్పాలి.
ఆడవారైతే ఎవరి కూతురు /ఎవరి కోడలు / ఎవరి భార్య
మగవారైతే ఎవరి కొడుకు / ఎవరి అల్లుడు / ఎవరి భర్త

## 1. శిక్షణా కార్యక్రమంలో నేర్చుకోదలచిన విషయాలు

**పద్ధతి** :సభ్యులు ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో నేర్చుకోదలచిన విషయాలను ఫ్లాష్‌కార్డులపై రాయాలి.

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:** సభ్యులు చెప్పేటప్పుడు వివరాలు చార్టుపై కాని బోర్డుపై రాయాలి. ప్రతి సభ్యురాలు భర్త ఇంటిపేరును తన ఇంటి పేరుగా చెప్పకపోవటాన్ని వివరించాలి.

**కావలసిన వస్తువులు:** బోర్డు, చాక్‌పీస్, చార్టు, స్కెచ్‌పెన్

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**ఫ్లాష్‌కార్డులను సభ్యుల నుండి సేకరించి వాటిలో ఉన్న విషయాలను క్రోడీకరించి అందులో మన శిక్షణ ఉద్దేశాలను సంబంధించినవిగా అయితే ఫర్వాలేదు. సంబంధంలేని విషయాలు ఉన్నట్లైతే శిక్షణా కార్యక్రమంలో (2రోజుల) సమయంలోనే మాత్రమే చేయాలి. అనుగుణంగా తయారు చేసిన రెండు రోజుల కార్యక్రమ వివరాల ప్రతిని సభ్యులకు ఇవ్వాలి.

**కావలసిన వస్తువులు** :ఫ్లాష్ కార్డులు, స్కెచ్‌పెన్నులు

## 2. శిక్షణా కార్యక్రమంలో నియమ నిబంధనలు

రెండు రోజుల కార్యక్రమానికి 2 రిపోర్టు కమిటీలు, ఇద్దరు ఫెసిలిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయాలి.

## 3. ప్రకృతిలో స్త్రీ, పురుషులతో పోల్చదగిన ఏవైనా రెండు వస్తువులను సేకరించటం.

**పద్ధతి** :సభ్యులందరూ బయటికి వెళ్ళి నిర్ణీత సమయంలో స్త్రీ, పురుష గుణాలను పోలిన రెండు వస్తువులను తీసుకొని రావాలి. పెద్ద గ్రూపులో ఒక్కొక్కరుగా తమ భావాలను పంచుకోవటంతో పాటు ఇవ్వబడిన పేపరుపై రాయాలి.

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:** ఈ కృత్యం నందు సభ్యులు మౌనంగా ఉండేలా చూడాలి. (గ్రూపులో

అభిప్రాయాన్ని వెల్లడించేటప్పుడు తప్ప). సభ్యులు రాసిన స్లిప్స్‌ను విడి విడిగా చార్టులపై అతికించమనాలి. స్త్రీ, పురుషుల గుణాలు అని పెద్ద అక్షరాలలో రాసిన రెండు చార్టులను అమర్చాలి. స్త్రీలలో మీరు ఉంటాయనుకున్న గుణాలు పురుషులలో ఉండవా? అలాగే పురుషులో ఉంటాయనుకున్న గుణాలు స్త్రీలలో ఉండవా? అని ప్రశ్నిస్తూ వచ్చిన సమాధానాలను బట్టి వివరణ ఇవ్వాలి.

**వివరణ:** ఈ గుణాలు అనేవి పుట్టుకతో వచ్చినవి కావు. రాజ్యాంగపరంగా వచ్చినవి కావు. కేవలం సమాజం (అంటే మనం )వల్ల అలవర్చుకున్నవే.
స్త్రీ, పురుషుల సామాజిక సాంస్కృతిక తేడాలే జెండర్
ఇది సమాజంచే నిర్ణయించబడింది.

## 4. లింగ వివక్షతకు కారణమైన వివిధ వ్యవస్థలు

**ఫెసిలిటేటరు** :సభ్యుల నుండి వచ్చిన జవాబులను బోర్డుపై రాయాలి.

**పద్ధతి** :కుటుంబ వ్యవస్థను ఉదాహరణగా తీసుకొని ఒక కుటుంబంలో ఆడవారిపై ఉండే కట్టుబాట్లు, సభ్యులు చెప్పించి లిస్ట్ చేయటం, ఒక వ్యక్తిని మధ్యలో నిలబెట్టి, ఒక్కొక్క సభ్యుడు/సభ్యురాలి చేత ఒక కట్టుబాటు చదివించి నిలబడ్డ వ్యక్తి చుట్టూ ఒక రౌండు తాడు చుట్టించాలి. ఇలా అందరు సభ్యులకు అవకాశం వచ్చిన తరువాత, తాడుచే చుట్టబడ్డ వ్యక్తిని ముందుకు నడవమనాలి. ఆ వ్యక్తి ముందుకు నడవటం సాధ్యం కాకపోవడాన్ని గమనించాలి.

**వివరణ:** ఇన్ని కట్టుబాట్లతో స్త్రీలు ముందుకు నడవటం అన్నది సాధ్యమా అన్న ప్రశ్న వేస్తే సాధ్యం కాదు కాబట్టి అమె చుట్టూ ఉన్న సమాజం మీరే కాబట్టి పరిష్కారం చూడమని చెప్పాలి.

**పద్ధతి:** సభ్యులను ఒక్కొక్కరుగా కట్టుబాట్లను తొలగించమనటం, కొన్ని ఆమెనే తొలగించుకోమనటం. ఆడవారు అభివృద్ధిలోకి రావాలంటే కొంత స్వయం కృషి ఉండాలి. కొంత సమాజం దోహదం చేయాలి.

**కావలసిన వస్తువులు: తాడు**

## ఐస్ బ్రేకర్

మనిషి జీవితంలో వివిధ దశలలో ఎదురయ్యే లింగ వివక్షత

**పద్ధతి** : సభ్యులను మూడు చిన్న గ్రూపులుగా చేయటం
మొదటి గ్రూపుకు 0-10
రెండవ గ్రూపుకు 10-25
మూడవ గ్రూపుకు 25 పైబడి)
వయస్సు వారీగా ఒక్కొక్క దశలలో ఎదురయ్యే వివక్షతను గురించి ఒక్కొక్క గ్రూపును చర్చించి దాని ఆధారంగా రోల్‌ప్లే చేయటం.

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

## 5. వ్యక్తిగత అనుభవాలు పంచుకోవటం

**పద్ధతి** : సభ్యులందరికీ ఒక తెల్ల కాగితం ఇచ్చి అందులో తమ జీవితంలో తాము ఎదుర్కొన్న వివక్షత గూర్చి ఏదైనా ఒక అనుభవాన్ని రాయమనాలి.

**ఫెసిలిటేటర్‌కు సూచనలు** : ఈ యాక్టివిటీకి ఒక ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించటం అవసరం. ముందుగా ముగించిన వారు మిగిలిన వారికి ఆటంకం కలగకుండా జాగ్రత్త పడాలి.

ముందుగా తన అనుభవాన్ని గ్రూపుతో పంచుకోవాలి.

## 6. 80:20 ఆట

**పద్ధతి** : ఫెసిలిటేటర్ సభ్యులను వాటర్‌షెడ్ కార్యక్రమాలలో స్త్రీల పాత్ర ఎంతవరకు ఉందో? మహిళలు ముఖ్యమైన పనుల్లో పాల్గొనకపోవటానికి కారణాలు ఏమి అని చర్చించటం వల్ల వివిధ అభిప్రాయాలు బయటపడతాయి.

ఉదాహరణకు: పనిభారం, సమయాభావం, అజ్ఞానం, సాంకేతిక విజ్ఞానం లేకపోవటం మొదలైనవి.

సభ్యులను రెండు గ్రూపులుగా విభజించాలి. ఒక గ్రూపులో 4, 5 మంది మాత్రమే ఉండాలి. రెండవ గ్రూపులో 25 నుండి 30 మంది వరకు ఉండవచ్చు. రెండు గ్రూపులను వారికి ఇష్టమైన ఏదైనా బొమ్మ గీయమనాలి. కావలసిన వస్తువులను మొదటి గ్రూపుకు మాత్రమే అందచేయాలి. నిర్ణీత సమయం తరువాత రెండు గ్రూపుల పనిని పోల్చాలి. తప్పనిసరిగా చిన్న గ్రూపు పని బాగుంటుంది. వీటికి కారణాలు చర్చించి మొదట వాటర్‌షెడ్ పనులలో స్త్రీలు పాల్గొనక పోవడానికి సభ్యులు చెప్పిన కారణాలను ప్రస్తావించాలి. దీనిద్వారా అసలైన కారణాలు పైవి ఏవీ కావని, కావలసిన వనరులు అందుబాటులో లేకపోవటమేనని గ్రహిస్తారు.

కావలసిన వస్తువులు: చార్టులు, పెన్సిల్లు, రబ్బర్లు, క్రేయానులు

సమయం: అరగంట

## 7. వాటర్‌షెడ్ యొక్క మార్గదర్శక సూత్రాలను చదవటం

**పద్ధతి** : ఒక్కొక్కరికి ఒకటి చొప్పున మార్గదర్శక సూత్రాల ప్రతిని ఇచ్చి చదివి, దానిపై చిన్న గ్రూపులో చర్చించమనాలి.

**కావలసిన వస్తువులు**: మార్గదర్శక సూత్రాల ప్రతులు

వాటర్‌షెడ్ కార్యక్రమాలలో మహిళల పాత్ర గురించి మార్గదర్శక సూత్రాలు ఏమి చెపుతున్నాయి.

**పద్ధతి** : చిన్న గ్రూపుల్లో చర్చించి ప్రజెంట్ చేయటం.

## 2వ రోజు

**ప్రార్థన**

**మొదటిరోజు కార్యక్రమాలపై సమీక్ష**

**8. వాటర్‌షెడ్ కార్యక్రమంపై దశల వారీగా మహిళల పాత్ర- ప్రస్తుత స్థితి.**

పద్ధతి: సభ్యులందరినీ ఒక్కొక్క &రగూపులో 5 లేక 6మంది ఉండేలా విభజించి ప్రతి గ్రూపుకు వాటర్‌షెడ్ కార్యక్రమ కరదీపికను చదవటానికి ఇవ్వాలి. తరువాత ప్రతి గ్రూపుకు ఫార్మాట్‌ను ఇచ్చి నింపమనాలి.

ఫెసిలిటేటర్‌కు సూచన: ఫార్మాట్‌ను ఈ కింది విధంగా బోర్డుపై రాయాలి.

| వాటర్‌షెడ్ కార్యక్రమంలో దశలు | కృత్యములు | మహిళల భాగస్వామ్యం ఎంతవరకుంది | లేకపోవడానికి కారణాలు ఏమి |
|---|---|---|---|

ఆశించిన సమాచారం: ఈ కృత్యము ద్వారా వాటర్‌షెడ్ కార్యక్రమంలో మహిళలు ఎంతవరకు పాల్గొంటున్నారు అన్న విషయం తెలుసుకోవచ్చు.

**9. మహిళలకు ఉండే అవసరాలు**

పద్ధతి: ఉపన్యాస పద్ధతిలో మహిళలకు ఉండే అవసరాల గురించి చెపుతూ, అందులో ప్రత్యక్ష అవసరాలు ఏవో వ్యూహాత్మక అవసరాలు ఏవో వివరించాలి.

**మహిళల అవసరాలు:** వాటిని వాటర్‌షెడ్ కార్యక్రమం ద్వారా తీర్చటం

పద్ధతి: వాటర్‌షెడ్ ఆధారంగా చేయబడ్డ చిన్న గ్రూపు లేదా వ్యక్తిగతంగా చిట్ డ్రా ద్వారా తమకు వచ్చిన అవసరాలను వారి వాటర్‌షెడ్ కార్యక్రమం ఎంతవరకు తీర్చగలుగుతుందో చిన్న గ్రూపులో చర్చించుకొని ఆ సమాచారాన్ని పెద్ద గ్రూపులో పంచుకోవాలి.

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

ప్రత్యక్ష, వ్యూహాత్మక అవసరాలను చిన్న చిన్న కాగితాలపై రాసి చిట్ డ్రాకు తయారుగా ఉంచాలి.

**సహజ వనరుల యాజమాన్యంలో మహిళలు సాధించిన విజయాలు**

పద్ధతి: సహజ వనరుల యాజమాన్యంలో మహిళలు సాధించిన విజయాలు సంఘటనలను (ఆరు) రోటేషన్ పద్ధతిలో ప్రతులను చిన్న గ్రూపులకు అందచేసి చదవమనాలి. ఇలా ప్రతి గ్రూపు ప్రతి సంఘటన గురించి చదివేటప్పుడు, అందులో వారికి నచ్చిన అంశాన్ని, నచ్చని అంశం వున్నట్లైతే దానిని కూడా నోట్ చేసుకోని ఉంచి (చివరలో) పెద్ద గ్రూపుతో పంచుకోవచ్చు.

ఫెసిలిటేటర్‌కు సూచన: ప్రతి సంఘటన యొక్క ప్రతులను ప్రతి గ్రూపుకు అందేలా చూడటం.

కావలసిన వస్తువులు: మహిళా విజయాల - సంఘటనల కాపీలు

ఆశించిన విషయం:

1. సభ్యులకు స్ఫూర్తి కలుగుతుంది
2. జెండరు దృష్టి కోణంతో కార్యాచరణ ప్రణాళిక చేయటానికి దోహదకారిగా ఉంటుంది.

## 10. జెండరు దృక్పథంతో కార్యాచరణ ప్రణాళిక తయారీ

పద్ధతి: సభ్యుల అభిప్రాయం ప్రకారం

కావలసిన వస్తువులు: తెల్లకాగితాలు, పెన్నులు.

రివ్యూ: రెండు రోజుల కార్యక్రమాలలో ముఖ్యాంశాలను గుర్తు చేసుకోవటం.

## రీడింగ్ మెటీరియల్ పంపిణీ

రెండవ రోజు కార్యక్రమాలపై సమీక్ష, రిపోర్టింగ్ కమిటీ చదివి వినిపిస్తారు.

ఫెసిలిటేషన్ కమిటీ, రిపోర్టింగ్ కమిటీ పనితీరుపై చర్చ

కార్యక్రమ సమీకరణ - ఫీడ్‌బ్యాక్ ఫారం నింపటం.

- - -

## స్టడీ మెటీరియల్

| **మగవారి లక్షణాలు** | **ఆడవారి లక్షణాలు** |
|---|---|
| స్వేచ్ఛ | వంశోద్ధారకునివ్వాలి |
| ఆస్తిహక్కు | భూదేవి అంత భారం మోయటానికి సిద్దంగా ఉండాలి |
| రక్షణ | సేవలలో ఇంటిల్లి పాదిని సంతసింపచేయాలి |
| నిర్ణయాధికారం | అత్తవారిల్లే లోకం |
| ఏ సమయంలోనైనా ఎక్కడికైనా వెళ్ళవచ్చు | సీత మహాదేవి లాంటి సహనం ఉండాలి |
| ధైర్యం, గౌరవం | ఇంటిగుట్టు రట్టు చేసుకోకుండా సర్దుకుపోవాలి |
| ఎంతైనా చదవచ్చు | ఆవేశం, ఉక్రోషం ఉండకూడదు |
| వేతనం ఎక్కువ | |
| గొడ్రాలు అన నిందరాదు | |
| కట్నం తీసుకోవచ్చు | |
| పెళ్ళైన నాటి నుంచి భార్యపై సంపూర్ణ అధికారం ఉంటుంది. | |
| మగపిల్లవాడు - మన పిల్లవాడు | ఆడపిల్ల - అక్కడి పిల్ల ఇక్కడి పిల్ల కాదు |

**మగవారి అధికారం - నాయకత్వం అనబడుతుంది**

**ఆడవారి అధికారం - అహంకారంగా కనిపిస్తుంది**

మరి ఈ లక్షణాలు అన్నీ పుట్టుకతో వచ్చాయా? రాజ్యాంగంలో ఉన్నాయా? లేదా సమాజం చేత ఆపాదించబడినవేనా? ఆలోచించండి!

## జెండరు సమాజధోరణి

శారీరకంగా స్త్రీలకు పురుషులకు తేడా ఉంది. మానవజాతి పునరుత్పత్తిలో వారి పాత్రలు వేరు. ఈ శారీరక

తేడాలను ఆధారంగా చేసుకొని ప్రతి సంస్కృతి, సమాజం స్త్రీ, పురుషులకు వేరు వేరు పాత్రలను, లక్షణాలను ప్రవర్తనలను ఆపాదిస్తోంది. కొన్ని ప్రవర్తనలు మగతనాన్ని కొన్ని స్త్రీత్వాన్ని సూచిస్తాయన్నది భావన. ఈ లక్షణాలు శరీర నిర్మాణ కారణంగా వచ్చినవి కావు. కేవలం సమాజ సృష్టి.
ఉదా: శరీర నిర్మాణ రీత్యా పిల్లల్ని కనటం అన్నది సహజం దానిని ఆధారంగా చేసుకొని సమాజం ఆమెకు (సహనమూర్తి, ఆబల, మొదలైనవి) భిన్న గుణాలను (భార్య, తల్లి) పాత్రలను విలువలను (ఎక్కువ, తక్కువ) ఆపాదిస్తుంది.
జెండరు అంటే కుప్తంగా?
సమాజంలోని స్త్రీ, పురుషుల సామాజిక తేడాలు తరచి చూడడమే. జెండరు అనేది సాపేక్ష పదం.

| **ప్రాకృతిక లింగం** | **సామాజిక లింగం** |
|---|---|
| జీవ సంబంధమైంది | సామాజిక సాంస్కృతిక సంబంధం |
| ప్రకృతిచే చేయునది | సమాజం చేత చేయునది |
| ఇది శాశ్వతమైంది | ఇది మారు మాటుండదు |
| దీనిని మార్చలేము | దీనిని మార్చగలం |

స్త్రీ, పురుషుల సామాజిక సాంస్కృతిక తేడాలే జెండర్.
ఇది సమాజంచే ఆపాదించబడింది.

**అసమానతా రూపాలు మూల కారణాలు**

- పితృస్వామ్య వ్యవస్థ
- కుటుంబ వ్యవస్థ
- సామాజిక, సాంస్కృతిక వ్యవస్థ
- కట్టుబాట్లు
- అధికార వ్యవస్థ
- మతం, కులం, వర్గం, విలువలు
- ప్రభుత్వం
- విద్యా విధానం
- మీడియా

స్త్రీ జీవిత దశలను చూస్తే వివిధ దశలలో ఈ కింది అంశాలలో వివక్షత కనిపిస్తుంది.
విద్య, పోషణ, వైద్య సహాయం, సంపాదనావకాశం, గుర్తింపు పొందలేని తెలివి -తేటలు, ఆటపాటలు, కీలక పదవులు, పరపతి, హక్కుల అమలు, హింస, స్వేచ్ఛ, నిర్ణయాధికారం, పనిభారం, సంస్కృతి, సాంప్రదాయం, మగ సంతానంపై మోజు/భ్రూణ హత్యలు, పునర్ వివాహాలు, వివాహం, లైంగిక సంబంధాలు, దుస్తులు, ఆస్తి హక్కులు.

మీకు తెలుసా! . ..
నూట పది సంవత్సరాల క్రితం మహిళల స్థితిగతులు అధ్యయనం చేస్తూ ఏయే అంశాలు సమాజం యావత్తును కలవరపరుస్తున్నాయని గుర్తించారో అవే అంశాలు ఇప్పటికీ సమాజంలో ఉన్నాయి. జనాభా వ్యత్యాసం పెరుగుతూనే

ఉంది. సమాజం తీరు నానాటికి ప్రశ్నార్థకంగానే ఉంది.

వరదల్లో, రైలు ప్రమాదాల్లో వందాలదిమంది చనిపోతే సంతాపం తెలిపే మనం, భ్రూణ హత్యల్లో లక్షల మంది చనిపోతే పాపం అనం. దేశంలో సగభాగమైన మహిళలు ఇలా ఆస్తిహక్కులు లేకుండా నిర్ణయాధికారం లేకుండా పనిభారంతో తక్కువ వేతనాతలో అచేతనంగా ఉండటం వల్ల దేశం అభివృద్ధి చెందగలదా? అంటే దేశానికే పక్షపాతం వచ్చిందన్న మాటే కదా!

ఉదాహరణకు ఒక మహిళను చైతన్యవంతురాలిని చేయాలనుకున్నాం . . . ఆమె చుట్టూ వున్న కట్టుబాట్లు తాడులా బంధించి ఉన్నప్పుడు ముందుకు నడవలేదు. కాబట్టి సమాజంలో భాగమైన మనం ప్రోత్సహించాలి. అదేవిధంగా ఆమెలో కొంత చొరవ ఉండాలన్నది కూడా నిజం.

## మహిళలు - వనరుల అందుబాటు

మహిళలకు అందుబాటులో వనరులు అన్న విషయాన్ని వివాహ వ్యవస్థ, ఆర్థిక కోణం నుండి పరిశీలించినపుడు పేద, ధనిక వర్గాలకు అతీతంగా వివక్షత కనిపిస్తుంది.

| ఉదా:**ధనిక కుటుంబం** | **పేద కుటుంబం** |
|---|---|
| భూమి | శ్రమశక్తి |
| పక్కా ఇల్లు | పాక/గుడిసె/పూరిల్లు |
| వ్యవసాయ పనిముట్లు | మేకలు, కోళ్ళు |
| డబ్బు | వృత్తి పనిముట్లు |

**ధనిక కుటుంబంలో:**

- భూమి, ఇల్లు, మగవారిపేరుపై ఉంటాయి.
- పశువులు కొనేటప్పుడు అమ్మేటప్పుడు నిర్ణయం మగవారిది.
- వ్యవసాయ పనిముట్లు కొనుగోలు, వినియోగం పురుషులది
- డబ్బు సంపాదన అందుబాటు, ఆధిపత్యం, వినియోగం నిర్ణయాధికారం పురుషులదే

**పేద కుటుంబం:** ఇద్దరు పనిచేసినా, స్త్రీ ఏ పనికి వెళ్ళాలన్నది పురుషుల నిర్ణయం, పనికి తగిన ఫలితం స్త్రీకి తక్కువ పురుషులకు ఎక్కువ వేతనం.

పాక పురుషుని పేరుపై ఉంటుంది.

బర్రెలు, గొర్రెలు, మేకలు కోళ్ళు పెంచేది స్త్రీ అమ్ముకునేది పురుషుడు.

వృత్తి పనిముట్ల కొనుగోలు - పురుషుల అవకాశం.

## వనరుల అందుబాటులో విజయాలు - సూచికలు

ఏ వాటర్‌షెడ్ కార్యక్రమమైనా ఎంతవరకు విజయవంతమైందో చూడాలంటే దానికి సంబంధించిన

అన్ని అంశాలను పర్యవేక్షించవలసి వుంటుంది.  వాటిలో మహిళా సాధికారత అంశాన్ని పరిశీలించడానికి వారి సమస్యలను, విజయాలను సూచికలను కింద ఇవ్వటం జరిగింది.

| **సమస్య** | **సూచిక** |
|---|---|
| స్త్రీల పేరున భూమి లేకపోవటం | ఎన్ని ఎకరాల భూమి ఆమె పేరున ఉంది? |
| ఉమ్మడి ఆస్తిపై నియంత్రణ/అందుబాటు లేకపోవటం | ఉమ్మడి ఆస్తిపై హక్కు ఏర్పరచుకుందా? |
| వనరులు (భూమి) | ఎంతమంది స్త్రీలు ఎన్ని ఎకరాలలో తమ ఇష్టం మేరకు చెట్లు పెంచగలుగుతున్నారు? ఎంతమంది మహిళలు, ఎన్ని రూపాయల అదనపు ఆదాయం పొందగలుగుతున్నారు? ఎంతమంది ఒంటరి స్త్రీలు / భూమి లేని మహిళలు వనరులపై హక్కు పొందగలిగారు? అలాంటి ఎంతమంది మహిళలు కమిటీలలో సభ్యులుగా ఉన్నారు? |
| మంచినీరు, పశుగ్రాసం, వంట చెరకు కొరత వల్ల మహిళలపై పనిభారం పెరగటం | వంట చెరకు ఉత్పాదనలో పెరుగుదల ఉందా? పశుగ్రాసం ఉత్పాదన సంవత్సరానికి ఎన్ని టన్నులు పెరిగింది. వంట చెరకు ఎంత దగ్గరిలో లభిస్తోంది? |
| పనిభారం పెరగటం (గంటలో) | ఎన్ని గంటలు పనిభారం తగ్గింది? పురుషులు ఇంటిపనిలో పాలు పంచుకుంటున్నారా? |
| వ్యవసాయ, ఉత్పాదనారంగాలలో నైపుణ్యతా లోపం వల్ల ఆదాయం పొందలేక పోవటం | వ్యవసాయ ఉత్పాదక రంగాలలో నైపుణ్యత సంపాదించి ఆదాయం పొందగలుగుతున్నారా? |
| వేతనాలు - వ్యత్యాసాలు | వేతనాల విషయంలో వివక్షతను అధికమించగలిగారా? సమాన వేతనాలు పొందగలుగుతున్నారా? |
| సొంత సంపాదనపై నియంత్రణ లేకపోవటం | తన సంపాదనపై నియంత్రణ కలిగుందా? |
| వేసే పంటలపై నిర్ణయాధికారం లేకపోవటం | తన నిర్ణయం ప్రకారం పంటలు వేయగలుగుతుందా? |
| కుటుంబ అవసరాలకు తగినంత ఆహారం లేకపోవటం | ఎన్ని నెలలకు ఆహార రక్షణ కల్పించుకోగలుగుతోంది. |
| అడవులు అంతరించటం వల్ల ఆదాయం తగ్గటం | అడవులను పెంచటం వల్ల కుటుంబ ఆదాయం సంవత్సరానికి ఎంత పెరిగింది |
| తమ ఉత్పాదనలు మార్కెట్ చేసుకునే నైపుణ్యం లేకపోవటం | తన ఉత్పాదనలను మార్కెట్ చేయగలుగుతున్నారా |
| బహిరంగసభలో పాల్గొనలేక పోవటం | ప్రస్తుతం పాల్గొన గలుగుతున్నారా? |
| గ్రూపులలో నిర్ణయాధికారం లేకపోవటం | మహిళలు గ్రూపులలో నిర్ణయాధికారం కలిసి ఉన్నారా? |

| | |
|---|---|
| ఆడపిల్లలను చదివించకపోవటం | బడి ఈడు ఆడపిల్లలందరూ బడిలో వున్నారా? |
| ముసలి, ఒంటరి స్త్రీలకు సాంఘిక రక్షణ లేకపోవటం | ముసలి, ఒంటరి స్త్రీలకు సాంఘిక రక్షణ కల్పించగలిగామా? |
| మహిళలకు మరుగుదొడ్లు లేకపోవటం | తక్కువ వ్యయంలో మహిళలకు మరుగుదొడ్లు నిర్మించగలిగారా? |
| పొగ పొయ్యిలు, సౌకర్యం లేని వంట గదులు | పొగరాని పొయ్యిలు ఇచ్చారా? |
| మహిళలకు వారి ఆరోగ్య సంబంధిత విషయాలపై అవగాహన లేకపోవటం | గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలు /ఎఎంఎం సేవలు అందుకుంటున్నారా? |

సమీకరణ: సాంఘిక సేవా సంస్థలు కాని పిఐఏలు కాని వాటర్‌షెడ్ కార్యక్రమంలో సాంఘిక నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలు, ఫైనాన్స్ ప్రాంతానికి తీసుకొని వస్తారు. అదేవిధంగా అందిన ఫలితాలను సమంగా అనుభవించగలగటం, సుస్థిరత సాధన అన్న విషయాలపై కూడా బాధ్యత వహించటం అవసరం.

**సహజ వనరుల యాజమాన్యంలో జెండరు స్పృహను పెంచాలంటే . .**

- సహజ వనరుల యాజమాన్యంలో జెండరు స్పృహను పెంచాలంటే స్త్రీల పాత్రలు / అవసరాలు వారి పనిభారంను పూర్తిగా పరిగణలోకి తీసుకోవాలి.
- పథకం ప్రారంభం నుండి అంతిమ దశ వరకు ప్రతి ప్రక్రియలోనూ దీనిని జతచేయాలి. ఫలితంగా ప్రత్యక్ష, వ్యూహాత్మక అవసరాలు తీర్చవచ్చు.
- జెండరు స్పృహ ఉన్న పిఐఏని మాత్రమే ఎన్నుకోవాలి.
- ఈ పథకంనకు సంబంధించిన ఏ ప్రణాళికనైనా సహ భాగస్వామ్య పద్ధతిలో తయారు చేయాలి.
- ఆ పిఆర్ఏలో స్త్రీల అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలి.
- బ్యాంకు డబ్బు తీయడానికి స్త్రీ సభ్యురాలి సంతకం తప్పనిసరి.
- మహిళలకు ప్రత్యేకమైన సాంకేతిక శిక్షణలు ఇవ్వాలి.
- మధ్యంతర సర్వే ద్వారా స్త్రీలు ఈ పథకంలో ఎటువంటి పాత్ర పోషిస్తున్నారు అన్నది గమనిస్తూ ఉండాలి.

**తయారు చేసే కార్యాచరణ ప్రణాళికలో క్రింది అంశాలుండాలి.**

★ **నిలకడైన జీవనాధారాలు, ఆహార భద్రత ద్వారా జీవన ప్రమాణాన్ని పెంచేందుకు స్పష్టమైన లక్ష్యం.**

★ **స్త్రీల ప్రత్యక్ష అవసరాలు**

- సమానవేతనాలు
- స్త్రీల పనిభారం తగ్గింపు
- న్యాయ సలహాలు అందించడం
- సమాచారం అందించడం
- స్త్రీల నైపుణ్యతలను గుర్తించడం, మెరుగుపరచటం
- స్త్రీల విద్య, ఆరోగ్యంలో మెరుగుదల
- వ్యూహాత్మక అవసరాలు

- నిరుపయోగ భూమిని సాగు చేయటం
- యాజమాన్యపు హక్కు కల్పించటం
- నాయకత్వ లక్షణాలు పెంచటం
- స్త్రీల వనరుల అందుబాటు పెంచటం

**చట్టరీత్యా . . .**

మన పంట పొలాల్లో జరిగే ఉత్పత్తిలో 30 శాతం పంట పొల్లాల్లోనే జరుగుతుంది. 78 శాతం మంది మహిళా కూలీలు ఈ వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. స్త్రీ పాదాలు తాకని భూమి, చేయి తగలని చెట్లు వుండవు. నాట్లు వేస్తారు, కలుపులు తీస్తారు, కోతలు కోస్తారు, కుప్పలు వేస్తారు, నూర్పిళ్ళు చేస్తారు. ధాన్యాన్ని బస్తాల్లోకి ఎత్తుతారు. పురుషుడు నాగలు దున్నుతాడు పండిన పంటను మార్కెట్టులో అమ్ముతాడు.

స్త్రీ మూడింట రెండొంతల పనిచేసినా రైతు అనగానే పురుషుడిని ఉద్దేశిస్తారు. సాంకేతిక విధానంలో మార్పులు వస్తే పురుషులకే శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పంట ధరల నిర్ణయాలు అమ్మకాలు, కొనుగోళ్ళు అన్నీ మగవారి పేరు మీదే.

పశువులకు మేత, నీళ్ళు, కొట్టం శుభ్రం చేసేది స్త్రీ పాలు అమ్మేది అధిక శాతం మగవారే. పశువుల సంతల్లోకి వెళ్ళి అమ్మడం, కొనడం మగవారి పెత్తనం.

ఇంత చేసిన ఆడవారికి మూడింట ఒకవంతు ఆదాయం, పదింట ఒకవంతు వనరుల అందుబాటు సమాన పనికి సమావే వేతనం అన్నది చట్టం. కానీ స్త్రీల పనులు పురుషుల పనులు వేరువేరుగా నిర్ణయించబడ్డ సమాజం. ఏది మగవారి పని, ఏది ఆడ వారి పని సమానమో చెప్పలేదు. నేను నాగలిపట్టాలా అని స్త్రీ, నేను నాట్లు వేయాలా అని పురుషుడు సందిగ్ధంలో ఉన్నారు.

ఆ సందిగ్ధతకు పర్యవసానమే
సమాన వేతనం సాధించడం చుక్కల్లో లెక్కగా
సమాన వేతనం ఒక కలగా మిగిలిపోయింది.
మనం గమనించామా!

ఒక ఏడాదిలో 2 1/2 ఎకరాల భూమిలో ఎద్దుల జత = 1,064 గంటలు
మగ మనిషి = 1,212 ॥
ఆడ మనిషి = 3,485 ॥ పనిచేస్తున్నారు.

- - -